

తలకొండపల్లి: వెల్జాల్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



విఠాయిపల్లిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

# కారు గెలిస్తేనే అభివృద్ధి

- జైపాల్‌యాదవ్ గెలుపుతో మరింత అభివృద్ధి
- కల్వకుర్తి మున్సిపాలిటీలో చైర్మన్ ఇంటింటి ప్రచారం



కారు గుర్తుకు ఓటేయాలని కల్వకుర్తిలో కూరగాయల వ్యాపారిని కోరుతున్న ఎడ్మసత్యం

కల్వకుర్తి/ వెల్దండ, నవంబర్ 11: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఆశీర్వదించి, కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధిలో పాల్పంచుకుందామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఓటర్లను అభ్యర్థించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని 2, 3 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే కల్వకుర్తి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓట్ల కొరకు వస్తారని, వారి మాటలు నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సూర్య ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

**చైర్మన్ సమక్షంలో చేరికలు**

ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మితే నట్టేట మునగడం ఖాయమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ తిమ్మరాశిపల్లికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎడ్మ సత్యం మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందేలా ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని నమ్మలేక ఆ పార్టీ నుంచి ప్రతి నిత్యం ఎంతోమంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవి, శ్రీను, యాదయ్య, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెల్దండ మండలంలో..**

వెల్దండ మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా శనివారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హోటళ్లు, దుఖాణాల్లో కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. చౌదర్‌పల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్,శంకర్, ప్రబాకర్, కృపానందం,రాము,అర్జున్, శేఖర్,రవి,బాల్‌రాజ్, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్ గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, పర్వతాలు గౌడ్, చౌదర్‌పల్లి అధ్యక్షుడు కొండల్‌యాదవ్ ఉన్నారు.

**విఠాయిపల్లిలో..**

ఆమనగల్లు, నవంబర్ 11: కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లిలో మాజీ సర్పంచ్ కంబాలపల్లి సాలయ్య ప్రచారం చేశారు. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు జటావత్ శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. జైపాల్‌యాదవ్ హయాంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రునాయక్, బన్నే శేఖర్, బన్నే నర్సింహ, పాపయ్య, ప్రశాంత్, చిన్న మల్లయ్య, శివ, మధు, శివ, శ్రీను, శ్రీకాంత్, మల్లయ్య, పర్వతాలు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

తలకొండపల్లి, నవంబర్ 11: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటేయాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతు న్న అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రహమాన్, దస్తగిర్, బందులాల్, యాద య్య, మహేశ్, రాములు, శ్రీరాములు, రామకృష్ణ, మల్లయ్య, బుచ్చయ్య, విజయ్, చెన్నయ్య, అశోక్, వినోద్, శేఖర్, యాదయ్య, శాగణేశ్, యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, నవంబర్ 11: మండలంలోని మంగళికుంట తండాకి చెందిన కేతావత్ జమిని అనారోగ్యంతో మృతి చెందింది. తండా ఉపసర్పంచ్ కేతావత్ జన్యానాయక్ ద్వారా విషయం తెలుసుకున్న పోలేపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించాడు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ తరపున రూ.5వేలు అందజేశాడు. ఆయనవెంట ఉప సర్పంచ్ జన్యానాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లాలయ్య, సత్యం, వెంకటయ్య, దాస్యనాయక్, బాలు, బీమ్లు, రామకృష్ణ ఉన్నారు.

## బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా మహేందర్

ఆమనగల్లు, నవంబర్ 11: ఆమనగల్లు పట్టణానికి చెందిన బొల్లు మహేందర్ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ బీసీ హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం బీసీలంతా ఐక్యంగా ఉండాలని కోరారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి

కల్వకుర్తి, నవంబర్ 11: కల్వకుర్తిలో శనివారం భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలాం దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్,బీఆర్ఎస్ నాయకులు ముజ్జు, షకిల్,వాహెద్, శ్రీను, రవి, అఫ్రోజ్, ఖాదర్, సిరాజ్, హసన్, ప్రదీప్, రషీద్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఊర్కొండ, నవంబర్11: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై లెనీన్ కథనం ప్రకారం.. మండలంలోని రేవల్లికి చెందిన దూల్లి రాములమ్మ(భర్త రాములయ్య) (40) శుక్రవారం సాయంత్రం.. బంధువు (అల్లుడు) రాచాలపల్లికి చెందిన మాడ్గుల బంగారు(32) తన మోటర్ సైకిల్‌పై కల్వకుర్తి నుంచి సాయంత్రం రాములమ్మను ఎక్కించుకొని బయలుదేరాడు. అతివేగం, అజాగ్రత్త కారణంగా 167 జాతీయ రహదారిపై ఊర్కొండ శివారులో ఎదురుగా వస్తున్న గేదెలను తప్పించబోయి అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో రాములమ్మ తలకు గాయాలవడంతో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ ఉస్మానియాకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించింది. ఈ ఘటనలో అల్లుడిపై విచారణ జరిపించి, తనకు న్యాయం చేయాలని భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

కల్వకుర్తి రూరల్, నవంబర్ 11: కల్వకుర్తిలోని షిర్డి సాయిసత్యసాయి ప్రశాంతి సన్నిధిలో ఆదివారం సత్య సేవా సమితి కల్వకుర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం



కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, నవంబర్ 11: సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, కారు గుర్తుకి ఓటేసి జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ, రైతుబంధు గ్రామాధ్యక్షులు వెంకటేశ్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, గంప శ్రీను, రామచంద్రయ్య, వెంకటేశ్, రవి, మహేశ్, నాగార్జున్, సత్యం, శ్రీరాములు, శ్రీశైలం, అంజి, సురేశ్, మధు, శ్రీకాంత్, శ్రీను, బాబులు, వేణు, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ఊర్కొండ, నవంబర్ 11: మండలంలోని ఇప్పపహాడ్‌కు చెందిన దుబ్బ రాజు కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించారు. ఈ విషయం (ఎంజేఆర్)యువసేన ద్వారా తెలుసుకొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, కుటుంబ సభ్యులకు రూ.5వేలు యువసేన ద్వారా అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు దుబ్బ రవి, దుబ్బ రాములు, సుందర్‌రెడ్డి, బుచ్చయ్య, మైసయ్య, మాజీ ఎంపీటీసీ, దుబ్బరాములు, కిశోర్ రెడ్డి ఉన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, నవంబర్ 11: ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కొప్పు లింగం అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందాడు. శనివారం ఆయనను ఇంటికి వెళ్లి, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. వ్యక్తిగతంగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు నర్సింహ, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు గంప శ్రీను, రామచంద్రయ్య, రవి, మహేశ్, సురేశ్, శ్రీనివాస్, వెంకటేశ్, వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మాలధారణ దుస్తులు అందజేత

కల్వకుర్తి, నవంబర్ 11: శివమాలలు ధరించే కన్నె స్వాములు 30మందికి మాలధారణ దుస్తులను శనివారం కల్వకుర్తిలో కుడుములు కరుణాకర్ రెడ్డి అందజేశారు. గురుస్వామి ఆనంద్‌గౌడ్ కన్నె స్వాములకు మాలధారణ దుస్తులు కావాలని కోరిన వెంటనే కరుణాకర్‌రెడ్డి స్పందించి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆనంద్‌గౌడ్, నరేశ్ ఉన్నారు.